# 'హదీసు' నియమ నిబంధనలు

**హదీసు':** 'హదీసు' అంటే సంభాషణ, కాని 'హదీసు'వేత్తల పరిభాషలో ఉపదేశం, ఆచరణ, సంతృప్తి మొదలైన వాటిని 'హదీసు' అంటారు

**'హదీసు' వల్ల లాభం:** ఉభయ లోకాల్లో సాఫల్యం లభిస్తుంది.

**'హదీసు' నియమ నిబంధనలు:** ఇది ఎటువంటి విద్య అంటే దీనిద్వారా ఉల్లేఖకుని వివరాలు, ఆ 'హదీసు'ను స్వీకరించాలా, తిరస్కరించాలా అనేవి తెలుస్తాయి.

**'హదీసు' నియమ నిబంధనల ముఖ్య ఉద్దేశ్యం:** (ఉల్లేఖకుని 'హదీసు'ను పరికించటం, పరీక్షించటం)

**తఖ్రీర్:** అంటే ప్రవక్త (స) ఏదైనా సంఘటన జరిగి, ప్రవక్త (స) దాన్ని చూసినా, విన్నా, దాన్ని వారించనూ లేదు, చేయమని ఆదేశించనూ లేదు , మౌనం వహించారు.

**హదీసు ఖౌలి, ఫేలి, తఖ్రీరీ:** ప్రవక్త (స) ఉపదేశాలను 'హదీసె' ఖౌలి, ఆయన ఆచరణను 'హదీసె' ఫే'అలీ, ఆయన మౌనాన్ని 'హదీసె' తఖ్రీరీ అని అంటారు.

**'హదీసు' మరియు ఖబర్:** ఈ రెంటి అర్థం ఒక్కటే, అయితే కొందరు కొంచెం తేడా ఉందని అంటారు.

## 'హదీసు' రకాలు

ప్రామాణికమైన 'హదీసు'ను 'హదీసె' **మర్ఫూ'అ** అంటారు. ప్రవక్త (స) వరకు పరంపర ఉన్న 'హదీసు'ను హదీసె మర్ఫూ అంటారు. అదేవిధంగా 'స'హాబీ వరకు ఉన్న హదీసును **మౌఖూఫ్** అంటారు. అదేవిధంగా తాబయీ వరకు ఉన్న 'హదీసు'ను **మఖ్తూ** అంటారు. మౌఖూఫ్ మరియు మఖ్తూలను **'అ'సర్** అని కూడా అంటారు. ఒక్కోసారి **మౌ'దూ** 'హదీసు'ను కూడా **'అ'సర్** అంటారు.

## 'స'హాబీ వ తాబయీ

విశ్వాసిగా ప్రవక్త (స)ను కలిసి విశ్వాసిగానే మరణించిన వారు 'స'హాబీ. విశ్వాసిగా ప్రవక్త (స) అనుచరుడ్ని కలసి విశ్వాసిగానే మరణించిన వ్యక్తి తాబయీ.

## 'హదీసు'ల మూలం మరియు ధృవీకరణ

'హదీసు'ను ఉల్లేఖించే వ్యక్తిని **రావీ** మరియు **నాఖిల్** అంటారు. 'హదీసు'లోని ప్రధాన భాగాన్ని **మతనె (మూలం)** 'హదీస్' అంటారు. ప్రధాన భాగం తరువాత ఉల్లేఖకుల భాగాన్ని సనదె (**ధృవీకరణ**) 'హదీస్' అంటారు.

**'హదీసు' రకాలు:** 'హదీసు' ఉల్లేఖకుల ప్రకారం 'హదీసులు' **ఆరు** రకాలు. 1. 'హదీసె' ముత్తసిల్, 2. 'హదీసె' మున్ఖతి, 3. 'హదీసె' మ'అజల్, 4. 'హదీసె' ము'అల్లఖ్, 5. 'హదీసె' ముర్సల్, 6. హదీసె ముద్లస్

**1. 'హదీసె' ముత్తసిల్:** పరంపరలో ఉల్లేఖకులందరూ పేర్కొనబడి ఎవ్వరూ తప్పిపోకుండా ఉండే 'హదీసు'.

**2. 'హదీసె' మున్ఖతి:** పరంపరలో కేవలం ఒకేఒక్క ఉల్లేఖకుడు తప్పి పరంపర తెగిపోతుంది.

**3. 'హదీసె' మ'అజల్:** పరంపరలో 2 లేదా అంతకంటే ఎక్కువ ఉల్లేఖకులు ఒకేచోట తప్పిపోయే 'హదీసు'.

**4. 'హదీసె' ము'అల్లఖ్:** ప్రారంభంలోనే ఉల్లేఖకులు తప్పిపోవడం, ఉల్లేఖకులను ప్రస్తావించకుండా'హదీసు'ను ప్రస్తావించటం. వీటిని త'ఆలీఖాత్ అంటారు.

**5. 'హదీసె' ముర్సల్:** పరంపరలో చివరి నుండి తాబయీ తప్పిపోవటం. అంటే తాబయీ ప్రవక్త (స) అనుచరుని పేరు ప్రస్తావించకుండా ప్రవక్త (స) ప్రవచనం అని అనడం.

**6. 'హదీసె' ముద్‌లస్:** అంటే 'హదీసు'వేత్త తన (గురువుగారి పేరు ప్రస్తావించకుండా, గురువుగారి గురువు గారి పేరును ప్రస్తావించటం. తద్‌లీస్ అంటే దాచటం, దాచే వారిని ముద్‌లిస్ అంటారు. ఎందుకంటే అతను తన గురువుగారిని చూశాడు. ఇటువంటి 'హదీసు'ను ముద్‌లస్ అంటారు. పరంపరలో ఎక్కడైనా ఉల్లేఖకుణ్ణి వదలివేస్తే, ఇటువంటి 'హదీసు'ను ముద్‌లస్ అంటారు.

## అనేక మార్గాల ద్వారా ప్రామాణికతగల 'హదీసు' రకాలు

ఈ విధంగా నాలుగు రకాలు: 1. ముతవాతిర్, 2. మష్‌హూర్, 3. 'అ'జీ'జ్, 4. 'గరీబ్.

**1. 'హదీసు' ముతవాతిర్:** ప్రతి తరంలో అధికంగా ఉండే ఉల్లేఖకులు గల 'హదీసు'. దీనికి ఐదు షరతులు ఉన్నాయి. 1. ప్రామాణికతలు అధికంగా ఉండాలి, 2. వీరు సత్యవంతులై ఉండాలి, 3. ఈ సంఖ్య మొదటి నుండి చివరి వరకు ఉండాలి, 4. వార్త సత్యమైనదై ఉండాలి, 5. వార్త వాస్తవమైనదిగా ఉండాలి, ఊహించినది కాకూడదు. ఈ ఐదు విషయాలు ఒకచోట చేరితే ఆ వార్త ముతవాతిర్ అనబడుతుంది.

**2. 'హదీసె' మష్‌హూర్:** ప్రతి తరంలో కనీసం ముగ్గురు ఉల్లేఖకులు ఉండాలి. ముతవాతిర్ ఐదు షరతుల్లో నాలుగు షరతులు ఉండి, ఐదవ షరతు లేకపోతే అది 'హదీసె' మష్‌హూర్ అవుతుంది. కొందరు మష్‌హూర్‌ను ముస్తఫీ'ద్ గా పిలుస్తారు. మరికొందరు ఈ రెంటిలో తేడా ఉందని అంటారు. అదేమిటంటే ముస్తఫీ'ద్ లో ఉల్లేఖకుల సంఖ్య మొదటి నుండి చివరి వరకు సమానంగా ఉంటుంది. మష్‌హూర్‌లో తప్పనిసరి కాదు.

**3. 'హదీసె' 'అ'జీ'జ్:** ప్రతి తరంలో ఉల్లేఖకులు కనీసం ఇద్దరు ఉండాలి. ఒకవేళ ఏదైనా తరంలో ఎక్కువైనా ఫర్వాలేదు.

**4. 'హదీసె' గరీబ్:** అంటే ప్రతి తరంలో ఒక్క ఉల్లేఖకుడు ఉంటాడు, అతనికి మరో భాగస్వామి ఉండరు. అందువల్ల దీన్ని 'గరీబ్ లేదా ఫర్ద్ అంటారు. 'గరీబ్ రెండు రకాలు: ఫర్ద్ ము'త్‌లఖ్, ఫర్ద్ నసబీ. 'గరీబ్ ముత్‌లఖ్, 'గరీబ్ నసబీ.

ధృవీకరణలో 'స'హాబీ ద్వారా ఉల్లేఖించే వ్యక్తి ఒక్కడే ఉంటాడు. ఫర్దె నసబీలో దీని ధృవీకరణలో 'స'హాబీ నుండి ఉల్లేఖించే వ్యక్తి ఉండడు. తరువాత దాన్ని ఉల్లేఖించే వ్యక్తి ఒక్కడే ఉంటాడు.

## ఆ'హాద్ వార్తలు:

ముతవాతిర్ వదలి మష్హూర్, 'అ'జీ'జ్, 'గరీబ్ మూడింటినీ ఆ'హాద్ వార్తలు అంటారు. ఖబర్ వా'హిద్ అంటే ఒకే వ్యక్తి ఉల్లేఖించినది. అయితే 'హదీసు'వేత్తల పరిభాషలో ముతవాతిర్ షరతులు లేనివి. ముతవాతిర్ ద్వారా నమ్మకమైన జ్ఞానం లభిస్తుంది. అది కేవలం మర్‌దూద్ కాకుండా మఖ్‌బూల్ అవుతుంది. కాని అఖ్‌జార్ ఆ'హాద్ మఖ్‌బూల్ కాదు, మర్‌దూద్ కూడా కాదు.

అందువల్ల దాన్ని ఆచరించడం దాని ఉల్లేఖకునిపై ఆధారపడి ఉంటుంది. ఉల్లేఖకుల గుణగణాలు ఉన్నత మైనవిగా ఉంటే, వారిని సత్య వంతులుగా భావించి దాన్ని ఆచరించటం తప్పనిసరిగా భావించడం జరుగుతుంది. ఒకవేళ వారిలో చెడ్డ గుణాలు ఉంటే, వారిని అసత్య వంతులుగా భావించి దాన్ని ఆచరించటం జరుగదు.

**ఖబరె వాహిద్ మఖ్బూల్:**

ఖబరె వాహిద్ మఖ్బూల్ 4 రకాలు: 1. సహీ లిజాతిహీ, 2. సహీ లిగైరిహీ, 3. హసన్ లిజాతిహి, 4. హసన్ లిగైరిహి.

ఒకవేళ ఖబరె వాహిద్ మఖ్బూల్‌లో ఉన్న ఉత్తమ గుణాలు చాలా అధికంగా ఉంటే దాన్ని 'స'హీ'హ్ లిజాతిహీ అంటారు.

ఒకవేళ ఉత్తమ గుణాలు కలిగి లేదు, కాని అనేక విధాలుగా సమర్థించడం జరిగినందున అది 'స'హీ'హ్ లి'గైరిహి అవుతుంది. ఒకవేళ అలా జరగకపోతే 'హసన్ లి'జాతిహి అవుతుంది. ఒకవేళ అది స్వీకార యోగ్యంగా ఉంటే 'హసన్ లి'గైరిహి అవుతుంది. వీటిని సంక్షిప్తంగా పేర్కొనడం జరిగింది. ఇంకా వీటిని వివరంగా కూడా పేర్కొనడం జరిగింది.

**1. 'స'హీ'హ్ లి'జాతిహీ:** ఈ 'హదీసు' యొక్క ఉల్లేఖకు లందరూ న్యాయశీలురు, సంపూర్ణ జ్ఞాపకశక్తి గల వారు అయి ఉండాలి. అది ధృవీకరణ పరంపర కలిగి ఉండాలి. న్యాయశీలి వ్యక్తి దైవభక్తి, భీతి నిస్వార్థిక భావం కలిగి ఉండాలి. షిర్క్, పాపాలు, బిద్అత్‌లు ఇతర చెడు కార్యాలకు దూరంగా ఉండటమే దైవభీతి అవుతుంది.

జబ్త్ రెండు రకాలు 1. జబ్త్ ఖల్బీ 2. జబ్త్ కితాబీ

**(1) జబ్త్ ఖల్బీ:** విన్న విషయాన్ని బాగా గుర్తుంచు కోవాలి. ఎప్పుడైనా దాన్ని వివరించే శక్తి కలిగి ఉండాలి.

**(2) జబ్తె కితాబీ:** పుస్తకం ద్వారా విని దాన్ని సరిదిద్దు కున్న తరువాత దాన్ని భద్రంగా ఉంచుకోవాలి. ముత్తసిల్ అంటే ధృవీకరణ ఉల్లేఖకులు తమ గురువుల ద్వారా విని ఉండాలి. మధ్య ఎవరూ తొలగించబడి ఉండకూడదు.

ముఅల్లల్: డిక్షనరీలో అనారోగ్యం అంటారు. 'హదీసు' వేత్తల పరిభాషలో రహస్య లోపం లేనిది అని అర్థం. డిక్షనరీలో **షాజ్** అంటే ఒంటరి అని అంటారు. 'హదీసు'వేత్తల పరిభాషలో ప్రామాణిక ఉల్లేఖకుడు మరో న్యాయశీలి, జ్ఞాపకశక్తి, అతనికంటే ఉన్నతుడైన వ్యక్తికి వ్యతిరేకంగా ఉండటం.

ఎందుకంటే 'స'హీ'హ్ లి'జాతిహీ న్యాయ శీలత, జ్ఞాపక శక్తి మొదలైన వాటిపై ఆధారపడి ఉంది. అయితే ఈ గుణాలు అధికంగా, ఒక మోస్తరుగా, తక్కువగా ఉండే అవకాశం ఉంది. కనుక 'స'హీ'హ్ లి'జాతిహీలో కూడా భేదాలు ఉంటాయి. ఉల్లేఖకులు ఉన్నత గుణాలు కలిగి ఉంటే అది 'స'హీ'హ్ లి'జాతిహీ, ఉత్తమ గుణాలు అధికంగా ఉండని 'హదీసు' కంటే అది ప్రామాణికంగా ఉంటుంది.

అదేవిధంగా ఉల్లేఖకుల జ్ఞాపకశక్తి అసంపూర్ణంగా ఉండి, మిగిలిన షరతులు 'స'హీ'హ్ లి'జాతిహీకి చెందినవి ఉంటే అది 'హసన్ లి'జాతిహీ అవుతుంది. 'హసన్ లి'జాతిహీకి 'స'హీ'హ్ లి'జాతిహీ కంటే తక్కువ స్థానం ఉంది. అయితే 'స'హీ'హ్ లి'జాతిహీలో వివిధ దశలు ఉన్నట్లే, 'హసన్ లి'జాతిహీలో కూడా వివిధ దశలు ఉన్నాయి.

**2. హదీసె 'స'హీ'హ్ లిగైరిహీ:** 'హసన్ లి'జాతిహినే 'స'హీ'హ్ లిగైరిహీ అంటారు. అయితే దీని ధృవీకరణ అనేక మార్గాల ద్వార ఉండాలి. దీనివల్ల అనేక మార్గాల ద్వారా శక్తి లభిస్తుంది. జ్ఞాపకశక్తి వల్ల ఉన్న లోపాన్ని వీటి ద్వారా దూరం చేయడం జరుగుతుంది. ఇంకా దానికి ప్రామాణికత లభిస్తుంది. 'హసన్ లి 'జాతిహీ అనేక మార్గాల ద్వారా 'స'హీ'హ్ లి'గైరిహి అయినట్టు. అదేవిధంగా 'హసన్ లి'జాతిహీగా ఉన్నది అనేక మార్గాలద్వారా 'స'హీ'హ్ లిగైరిహి అనబడుతుంది.

'స'హీ'హ్ లి'జాతిహీ మరియు 'హసన్ లి'జాతిహీలో తేడా ఉందనేది వాస్తవం. ఎందుకంటే 'స'హీ'హ్ లి'జాతి హీలో ఉల్లేఖకుని జ్ఞాపకశక్తి పరిపూర్ణంగా

ఉంటుంది. 'హసన్ లి'జాతిహీలో అసంపూర్ణంగా ఉంటుంది.

## మున్కర్, మ'అరూఫ్:

ఒకవేళ బలహీనమైన ఉల్లేఖకుడు ప్రామాణిక ఉల్లేఖకుడ్ని వ్యతిరేకిస్తే , అటువంటి 'హదీసు'ను మున్కర్, ప్రతిపక్షంలో ఉన్న 'హదీసును మ'అరూఫ్ అంటారు.

ఖబ్రె వా'హిద్ మఖ్బూల్ యొక్క రెండవ రకం.

ఇందులో ము'హ్కమ్ ముఖ్తలిఫల్ 'హదీస్' నాసిఖ్ మన్సూఖ్, ముతవఖ్ఖఫ్ ఫీహ్ అనే నాలుగు రకాలు ఉన్నాయి. వ్యతిరేకంగా లేని దాన్ని ము'హ్కమ్ అంటారు. ఒకవేళ దానికి వ్యతిరేకంగా ఉంటే దాన్ని ము'ఖ్తలిఫుల్ 'హదీస్' అంటారు. రెండు 'హదీసు'లు వ్యతిరేకంగా ఉండి, ఒకటి ముందు మరొకటి వెనుక ఉంటే, ముందు దాన్ని మన్సూఖ్, తరువాతి దాన్ని నాసిఖ్ అంటారు. ఒకవేళ ఒక దాన్ని మరొక దానిపై ప్రాముఖ్యం ఇవ్వలేని పక్షంలో వాటిని ముతవఖ్ఖఫ్ఫీహ్ అంటారు.

## ఖబరె మర్దూద్:

రెండు విధాలుగా తిరస్కరించబడుతుంది. 1. దాని ధృవీకరణలో ఒక ఉల్లేఖకుడు, లేదా అనేక ఉల్లేఖకులు తప్పితే, 2. లేదా దాని ఉల్లేఖకుల్లో ఎవరైనా విమర్శించ బడినప్పుడు. ఉల్లేఖకులు విమర్శించబడే 5 విషయాలు న్యాయ శీలతకు సంబంధించినవి, 5 జ్ఞాపక క్తికి చెందినవి. అవన్నీ వరుసగా పేర్కొనబడటం జరిగింది. 1. అసత్యం: ఉల్లేఖించిన వ్యక్తి అసత్యవంతుడైతే, అతడు ప్రవక్త (స)పై అసత్యం పలికితే, ఇటువంటి వ్యక్తి ఉల్లేఖనను మౌ'దూ అంటారు. అదేవిధంగా ఎల్లప్పుడూ అసత్యం పలికే వ్యక్తి యొక్క ఉల్లేఖనాన్ని మత్రూక్ అంటారు. ఒకవేళ ఉల్లేఖకుడు ఎప్పుడూ, తప్పులు చేసే వాడైతే, అటువంటి వ్యక్తి 'హదీసు'ను మున్కర్ అంటారు. అదేవిధంగా తప్పులు, పొర పాట్లు, ఏమరు పాటుకు గురి అయ్యే ఉల్లేఖకుణ్ణి మున్ కర్ అంటారు. అదేవిధంగా ఉల్లేఖకునిలో అసత్యంతో పాటు పాపాలు కూడా చోటుచేసుకుంటే అతని ఉల్లేఖనాన్ని కూడా మున్కర్ అంటారు. అదేవిధంగా ఉల్లేఖకునిలో అను మానం ఉంటే అతని 'హదీసు'ను ము'అల్లల్ అంటారు. అయితే 'హదీసె' ము'అల్లల్ను గుర్తించడం చాలా కష్టం. దీన్ని 'హదీసు' నిపుణులే గుర్తించ గలరు. ఉల్లేఖకుని సత్యతను తిరస్కరించటం. ఒక్కోసారి ధృవీకరణను లేదా మూలాన్ని తిరస్కరించటం జరుగుతుంది.

**ముద్రజ్:** ఉల్లేఖకుడు ఒక ఉద్దేశ్యంతో 'హదీసు'లో తన అభిప్రాయాన్ని కూడా చేర్చితే, అతని ఉల్లేఖనం వాస్తవానికి వ్యతిరేకం అయిపోతుంది. దీన్ని ముద్రజ్ అంటారు.

ముద్రజ్ రకాలు: (1) ముద్రజుస్సనద్ (2) ముద్రజుల్ మతన్.

**(1) ముద్రజుస్సనద్:** ధృవీకరణలో మార్పులు, చేర్పులు జరిగి అది ఇతర ధృవీకరణలకు వేరుగా ఉంటే దాన్ని ముద్రజుస్సనద్ అంటారు.

**(2) ముద్రజుల్ మతన్:** మూలంలో మార్పులు, చేర్పులు జరిగి ఇతర మూలాల్లో అది లేకపోతే దాన్ని ముద్రజుల్ మతన్ అంటారు. దీన్ని మఖ్లూబ్ కూడా అంటారు.

**మ'జీద్ ఫీ ముత్తసిల్ అసానీద్:** 'హదీసు' ధృవీకరణలో ఉల్లేఖకుని పేరు చేర్చి, ఇది ప్రామాణిక 'హదీసు'లో లేకపోతే దాన్ని మ'జీద్ ఫీ ముతసిలిల్ అసానీద్ అంటారు.

**ఇజ్తిరాబ్:** 'హదీసు'లో వాస్తవ ఉల్లేఖకునికి బదులు మరొకరిని చేర్చితే, ఒక ఉల్లేఖకుడు వ్యతిరేకంగా మాట్లాడితే దాన్ని ఇజ్తిరాబ్ అంటారు. ఇవి కూడా రెండు రకాలు ఉన్నాయి.

అదేవిధంగా ఉల్లేఖన కర్త **బిద్అతీ** అయితే అతని ఉల్లేఖనం స్వీకరించడం జరుగదు. బిద్అతీ రెండు రకాలు. 1. బిద్అత్ ముకఫ్ఫరహ్ 2. బిద్అత్ గైర్ ముకఫ్ఫరహ్. బిద్అత్ ముకఫ్ఫరహ్ ఉల్లేఖనం పూర్తిగా తిరస్కరించ బడుతుంది.

**10**. బలహీనమైన జ్ఞాపకశక్తి.

-----

## ధృవీకరణ (అస్నాద్)

'హదీసు' ఉల్లేఖకుల పరంపరను సనద్ మరియు అస్నాద్ అంటారు. ధర్మంలో దీనికి చాలా ప్రాధాన్యత ఉంది. మరో విధంగా చెప్పాలంటే దీనిపైనే ఆధారపడి ఉంది. ము'హమ్మద్ బిన్ సీరీన్ "ప్రాచీన కాలంలో 'హదీసు'ల పరంపర గురించి ప్రజలను అడిగేవారు కారు. ఎందుకంటే అందరూ సత్య వంతులే గనుక. కాని ఇప్పుడు బిద్అత్ల కల్లోలం ప్రారంభమయ్యింది. అప్పుడు ప్రజలు మీ ధృవీకరణ తీసుకురమ్మని కోరడం జరిగింది. ఒకవేళ అహ్లె సున్నత్తో సంబంధం ఉంటే ఉల్లేఖన స్వీకరించడం జరుగుతుంది. ఒకవేళ బిద్అత్లతో సంబంధం ఉంటే ఉల్లేఖనం స్వీకరించడం జరుగదు. (ముఖద్దమ్ ముస్లిమ్)

**'హదీసు'ను పేర్కొనే పదాలు:**

పదాలు పేర్కొనడానికి **8** తరగతులు ఉన్నాయి:

1. సమితు వ హద్దసనీ, 2. అఖ్బరనీ వ ఖర'అతు అలైహి, 3. ఖర'అహ్ అలైహి వ అనా అస్మ'ఉ, 4. అన్బ'అనీ, 5. నావలనీ, 6. షా ఫహనీ బిల్ ఇజా'జ, 7. కతబ ఇలయ్య బిల్ ఇజా'జ, 8. అన్ వ గైరిహి

**'హదీసు' ఉల్లేఖకులు (రావీలు)**

'హదీసు'ను పేర్కొనే వ్యక్తిని రావి అంటారు. రావికి బహువచనం రువాతులు. అంటే ఉల్లేఖకుల పేర్లలో, బిరుదుల్లో ఒక్కోసారి అనుమానాలు తలెత్తుతాయి. 'హదీసు' విద్యలో వీటిపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.

1. అనేకమంది ఉల్లేఖకుల పేర్లు, బిరుదులు, వంశాలు ఒకేలా ఉంటే దాన్ని ముత్తఫిఖ్ మరియు **అంటారు**.

2. ముతఫర్రిఖ్, ఒకవేళ అనేక పేర్లు లేఖనంలో ఒకేలా ఉన్నా, ఉచ్చారణలో వేర్వేరుగా ఉంటాయి.

## 'హదీసు' పుస్తకాల రకాలు

'హదీసు'వేత్తల పరిభాషలో కొన్ని పుస్తకాల పేర్లు జామె, ముస్నద్, సునన్, ము'అజమ్, ముఫ్రద్, ముస్త'ఖ్రజ్ మొదలైన పేర్లు ఉన్నాయి. క్రింద సౌకర్యం కోసం పేర్కొనడం జరిగింది. అల్ జామి'ఉ లిల్ బు'ఖారీ, జామి'ఉ తిర్మిజి' మొదలైనవి. సునన్ అంటే 'హదీసు' లను అధ్యాయాలుగా, పుస్తకాలుగా పేర్కొనడం. అబ్వాబుస్సలాత్, కితాబు'స్సలాత్, కితాబు'జ్జకాత్ మొదలైనవి. సుననె అబూదావూద్ వ నసాయి.

అల్ మసానీద్: ఇందులో 'హదీసు'లను ప్రవక్త (స) అనుచరుల క్రమంలో పేర్కొనడం జరుగుతుంది. ముస్నదె అ'హ్మద్, ముస్నదె ఇబ్నె 'హమీద్.

అల్ మ'ఆజిమ్: ఇందులో 'హదీసు'లను 'హదీసు' వేత్తల వరుస క్రమంలో పేర్కొనడం జరుగుతుంది. మ'అజమ్ తబ్రాని అస్సగీర్, అల్ అల్సతుల్ కబీర్.

అల్ అత్రాఫ్: ఇందులో 'హదీసు'లను సంక్షిప్తంగా పేర్కొనడం జరుగుతుంది. దానివల్ల హదీసు మొత్తం అర్థం అవుతుంది. దీనితోపాటు ప్రత్యేక పుస్తకాల ధృవీకరణలను కూడా పేర్కొనడం జరుగుతుంది. ఉదా: అల్ అత్రాఫ్ లి'సి'హా సిత్త.

అల్ అజ్'జా: ఇందులో ఒకే వ్యక్తి యొక్క ఉల్లేఖనాలను గురించి, ఒకే ఒక్క విషయాన్ని గురించి చర్చించడం జరుగుతుంది. ఉదా: జు'జ్ఉల్ బు'ఖారీ ఫిల్ ఖిరాఅతి వ రఫ్ఉల్ యదైని వ 'గైరిహిమ.

ముస్త'ఖ్‌రజాత్: ఇతర పుస్తకాల 'హదీసు'లను పరిశీలించి ఒక పుస్తకంగా క్రమంగా పేర్కొనడం

అల్ ముస్తద్‌రక్: అసలు పుస్తకంలో అందులో లేని 'హదీసు'లను చేర్చటం. 'సి'హా సిత్తె లేదా ఉమ్మ'హాతు సిత్తె మొదలైనవి. కాని క్రింద పేర్కొనబడిన పుస్తకాలు చాలా ప్రఖ్యాతమైనవి. ఆరు పుస్తకాల సమూహాన్ని 'సి'హాసిత్తె అంటారు.

1. 'స'హీ'హ్ బు'ఖారీ, 2. 'స'హీ'హ్ ముస్లిమ్, 3. తిర్మిజ', 4. అబూ దావూద్, 5. నసాయి, 6. ఇబ్నె మాజహ్ లేదా ముఅత్తా ఇమామ్ మాలిక్.

ముత్తఫఖున్ అలైహి: బు'ఖారీ, ముస్లిమ్ ఇద్దరూ పేర్కొన్న 'హదీసు'లను ముత్తఫఖున్ అలైహి అంటారు.

ఖుర్ఆన్ తర్వాత అన్నిటి కంటే సత్యమైన గ్రంథం బు'ఖారీ. ఆ తరువాత ముస్లిమ్, ఆ తరువాత అబూ దావూద్, తిర్మిజ', నసాయి', ఇబ్నె మాజహ్.

## 'హదీసు'వేత్తల బిరుదులు

'హదీసు'వేత్తల పరిభాషలో 'హదీసు'వేత్తలకు "అల్ 'హాఫిజ్" లేదా "అల్ 'హుజ్జహ్" లేదా "అల్ 'హాకిమ్" అనే బిరుదులతో గుర్తుచేసుకోవటం జరుగుతుంది. వాటి అర్థం:

1. అల్ ము'హద్దిస్: అన్ని విధాలా 'హదీసు'ను గురించి తెలిసిన వ్యక్తి.

2. అల్ 'హాఫిజ్ ఫిల్ 'హదీస్': లక్ష 'హదీసు'లు గుర్తున్న వ్యక్తి.

3. అల్ 'హుజ్జహ్: 3 లక్షల 'హదీసు'లు గుర్తున్న వ్యక్తి.

4. అల్ 'హాకిమ్: 'హదీసు'ల మూలాలు, పరంపరలు ధృవీకరణలు, తేదీలు మొదలైన వన్నీ గుర్తున్న వ్యక్తి.

-----

## 'హదీసు'వేత్తల తరాలు (తబఖ)

హదీసువేత్తల పరిభాషలో "తబ'ఖ" అనే పదం తరచూ ఉపయోగించటం జరుగుతుంది. ఫలానా ఉల్లేఖన కర్త ఫలానా తరానికి చెందిన వాడని. 'హదీసు' విద్యార్థులు మొట్టమొదట తరం గురించి తెలుసు కోవటం చాలా అవసరం. తరం అంటే ఒకే పండితుని ద్వారా ఉల్లేఖించే సమకాలీన బృందం. ఇబ్నె 'హజర్ తఖ్‌రీబుత్తహ్'జీబ్‌లోని ముందుమాటలో 12 తరాలుగా విభజించారు. 1. ప్రవక్త (స) అనుచరులు, 2. తాబయీన్, 3. ముతవస్సిత్ తాబియీన్, 4. కిబార్ తాబియీన్, 5. ప్రవక్త (స) అనుచరుల ద్వారా ఉల్లేఖించిన వారు, 6. ప్రవక్త (స)ను కలవని వారు, 7. కిబార్ ఇత్తిబాయి తాబియీన్, 8. ముతవస్సితీన్ ఇత్తిబాయి తాబియీన్, 9. అసాగిరె ఇత్తిబాయి తాబియీన్, 10. ఇత్తిబాయి తాబియీన్‌ల ద్వారా ఉల్లేఖించేవారు, 11. ఇత్తిబాయి తాబియీన్‌ల ద్వారా ఉల్లేఖించే ముతవస్సితీన్, 12. అసాగిరె ఇత్తిబాయి తాబియీన్.

1. సహాబీ అంటే విశ్వాసిగా ప్రవక్త (స)ను కలిసి, విశ్వాసిగానే మరణించిన వ్యక్తి.

2. తాబయీ అంటే విశ్వాసిగా ప్రవక్త (స) అనుచరులను కలసి విశ్వాసిగానే మరణించిన వ్యక్తి.

3. తబె తాబయీ అంటే విశ్వాస స్థితిలో తాబయీను కలసి విశ్వాసిగానే మరణించిన వ్యక్తి.

4. ముఖజ్‌రమీన్ అంటే అజ్ఞాన కాలం, ఇస్లామ్ రెండు కాలాలను చూచి ప్రవక్త (స)ను చూడలేని వ్యక్తి. అంటే వృద్ధ తాబియీన్లు.

*****